పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి.



-జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 16:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం వీరవరం నుండి చినతిరుపతి వరకు కోటి రూపాయలు ఉపాధిహామీ నిధులతో నిర్మించే సిమెంట్ రోడ్డునిర్మాణానికి మంగళవారం జ్యోతుల నవీన్ కుమార్ కూటమిశ్రేణులతో కలిసికొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కిర్లంపూడి మండలానికి ఇప్పటి వరకు 26 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు,బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి కొన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా మిగతా పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల రైతులకు, కాలినడకన చినతిరుపతి వెళ్లే భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జగ్గంపేట నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, మండల టిడిపి అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యుల భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు,కంచుమర్తి రాఘవ,అనుకుల శ్రీకాంత్, నీలం శ్రీను తూముకుమార్,సూతి శ్రీను,పాఠంశెట్టి రవి, బొదిరెడ్ల సుబ్బారావు, గండే కాశీ విశ్వనాథ్,పట్టు చంటిబాబు,గొల్లపల్లి సూరిబాబు,నంది బాలకృష్ణ, గొడే దొరబాబు, బొజ్జపు శ్రీను, గరగ గోవింద్, ఎంపిడిఓ బావిశెట్టి హరికృష్ణ, కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ ,జగ్గంపేట సబ్ డివిజన్ పంచాయతీరాజ్ డిఈ వై.ఉమాశంకర్, ఏఈ నారాయణ, ఉపాధి హామీ సిబ్బంది అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఏడాది పాలనపై పార్టీ శ్రేణుల సంబరాలు

**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 16:**తనకు కేటాయించబడిన రాజ్యసభ సభ్యత్వాన్ని గొప్ప బాధ్యతగా స్వీకరించి, అందిన అవకాశాన్ని కాకినాడ జిల్లా ప్రజల సేవకు వినియోగిస్తున్న నాయకుడు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ తెలిపారు. రాజ్యసభ సభ్యుల కార్యాలయం ఇన్చార్జ్ మేకా లక్ష్మణమూర్తి కూడా ఇదే విషయాన్ని పేర్కొన్నారు. రాజ్య సభ సభ్యులుగా సానా సతీష్ బాబు బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా కాకినాడలోని రాజ్యసభ సభ్యుల కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, సానా సతీష్ బాబు స్నేహితులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో హాజరై సంబరాలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యుల కార్యాలయం ఇన్చార్జ్ మేకా లక్ష్మణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తోట నవీన్, కాకినాడ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని), సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస్ బాబా, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భారీ కేకులు కట్ చేసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేకా లక్ష్మణమూర్తి నినాదాలతో కార్యక్రమాన్ని



హోరెత్తించారు. ఈ సందర్భంగా తోట నవీన్ మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్ బాబు ఏడాది కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పదవికి గౌరవం తెచ్చారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కార్యక్రమ అధ్యక్షుడు మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, సానా సతీష్ బాబు తన పదవిని బాధ్యతగా భావించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. కాకినాడ నగరంలో క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి కృషి చేయడం, సర్పవరం గ్రామంలో మినీ స్టేడియం ఏర్పాటు, బొద్ధవరం గ్రామంలో గ్రామస్తుల 40 ఏళ్ల కల అయిన వంతెన నిర్మాణాన్ని సాధించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ఆయన నాయకత్వానికి నిదర్శనమన్నారు. అలాగే గత 34 వారాలుగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ ద్వారా సుమారు 80 శాతం ప్రజా సమస్యలకు పరిష్కారం చూపి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించు కున్నారని ప్రశంసించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్ బాబు ఏడాది కాలంలో కాకినాడ జిల్లాకు అనేక సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించారని తెలిపారు. సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పార్లమెంట్ వేదికగా కాకినాడ జిల్లా సమస్యలపై సానా సతీష్ బాబు గళం గట్టిగా వినిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి, కామాడి దశరథ్, డీఆర్‌యూసీసీ సభ్యులు ముత్యాల అనిల్ కుమార్, న్యాయవాది నరేంద్ర, దేవ్ వెంకన్న, రామదేవ సీతయ్య దొరతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కోలమూరు శివారులో అక్రమ భవన నిర్మాణం

**పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:**రూరల్ మండలం కోలమూరు శివారు ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా జి ప్లస్ జి ప్లస్ ఫోర్ భవన నిర్మాణం అక్రమంగా సాగుతోంది. సంబంధిత పంచాయ గత రెండు మూడు నెలలుగా జరుగుతున్నప్పటికీ తీ నుంచి ఎటువంటి ప్లాన్ తీసుకోకుండానే నిర్మాణం జరుగు తున్నట్లు స్థానికులు చెప్తున్నారు. 300 చదరపు అడుగుల్లో విస్తీర్ణంలో జరుగుతున్న ఈ నిర్మాణం గత మూడు నెలలుగా జరుగుతోందని, స్థలానికి, భవనానికి తగ్గట్టుగా సెట్ బ్యాక్ లు వదల్లేదని , ఐదవ అంతస్తు , పెంట్ హౌస్ నిర్మాణం కూడా అక్రమమేనని ఆరోపణలు వస్తున్నాయి. పంచాయతీ పాలకవర్గాలు, పంచాయతీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అక్రమ భవన నిర్మాణాలు జరుపుతున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రూరల్ లో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

**ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**



**రాజమహేంద్రవరం పెన్ పవర్ డిసెంబర్ 17:**బొమ్మూరు లోని మురళి కొండ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారేలా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం బొమ్మూరు పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ,

రూరల్ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మధురానగర్‌లో రూ.1.50 కోట్లు, నేతాజీ నగర్‌లో రూ.1 కోటి వ్యయంతో పలు పనులు పూర్తి చేశామని తెలిపారు. మరో రూ.3 కోట్లతో కొత్త పనులు చేపట్టనున్నామని, మురళి కొండ ప్రాంతానికే రూ.2.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. మొత్తం 11 పనుల ద్వారా రోడ్లు, కాలువలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

వెంకటేశ్వర నగర్‌కు రూ.13 లక్షలు, ప్రశాంతి నగర్ చెరువు గట్టుకు రూ.12 లక్షలు, పాత బొమ్మూరు- మధురానగర్ ప్రాంతాలకు రూ.25 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రధాన డ్రైనేజీ సమస్య పరిష్కారానికి , రుడా లేదా ఇతర గ్రాంట్ల తో పనులు చేపడతామన్నారు. సాటిలైట్ సిటీ-పాత బొమ్మూరు కలుపుతూ రూ.1 కోటితో డ్రెయిన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న పుష్కరాల నాటికి ఈ ప్రధాన మార్గంలో 60 అడుగుల రహదారి నిర్మాణంపై యోచన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఆర్మ్ స్ట్రాంగ్, మత్స్యేటి ప్రసాద్, మజ్జి పద్మావతి, కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పండూరి అప్పారావు, తలారి మూర్తి, నిమ్మలపూడి రామకృష్ణ, భీమరశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# వీరవరం-చినతిరుపతి రోడ్డును మోటార్ సైకిల్ పై పరిశీలించిన జ్యోతుల నవీన్ కుమార్.

**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 16:** కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి పెద్దాపురం మండలం చిన తిరుపతి గ్రామం వరకు సుమారు కోటి రూపాయలు ఉపాధి హామీ నిధులతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ కూటమి నాయకులతో కలిసి మంగళవారం శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరవరం నుండి నుండి చినతిరుపతి వెళ్లే రోడ్డు వరకు మోటార్ సైకిల్ పై రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల రైతులతో పాటు, చినతిరుపతి కాలినడకన వెళ్లే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారులకు, లింకు రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో గంపమట్టి వేసి గుంట పూడ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ మండలంలోని పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# సాయుధ దళాల పతాక నిధికి మెప్మా

## సిబ్బంది రూ.8.01 లక్షల విరాళం




**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 16:** సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సిబ్బంది సేకరించిన రూ.8 లక్షల 700ల చెక్కును జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం. కృష్ణారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బి. ప్రియంవద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ, మాజీ సైనికుల పునరావాసం, సంక్షేమం, అమరులైన సైనికుల కుటుంబాల సంక్షేమానికి ఉపయోగపడే సాయుధ దళాల పతాక నిధికి కాకినాడ జిల్లాలోని 7 మున్సిపాలి టీలలో పనిచేస్తున్న సుమారు 8 వేల మంది మెప్మా సిబ్బంది రూ.10 చొప్పున రూ.8 లక్షల 700 విరాళంగా అందించడం అభినంద నీయమన్నారు. మెప్మా సిబ్బంది అందరికీ ఆయన అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కూడా సాయుధ దళాల పతాక నిధికి విరివిగా విరాళాలు అందించాలని జేసీ అపూర్వ భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా, సైనిక సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ నగరపాలక సంస్థలో ట్రైనీ

## అసిస్టెంట్ కలెక్టర్ మనిషా బాధ్యతల స్వీకరణ



**కాకినాడ, పెన్ పవర్, డిసెంబర్ 16:** కాకినాడ నగరపాలక సంస్థలో జరుగుతున్న పరిపాలనా కార్యకలాపాలను సమగ్రంగా అవగాహన చేసుకునే క్రమంలో శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్ మనిషా మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇన్‌చార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. శిక్షణలో భాగంగా వారం రోజుల పాటు నగరపాలక సంస్థ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ, రోజువారీ పరిపాలనా వ్యవహారాలను అధ్యయనం చేయనున్నారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, కార్పొరేషన్ మేనేజర్ సీతారాం తదితర అధికారులు ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనిషాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికి పరిచయం చేసుకున్నారు.

# వైకుంఠ ఏకాదశి మహా పర్వదినానికి ముస్తాబవుతున్న జనార్ధన స్వామి ఆలయం




**ఉత్తర ద్వారానికి మెరుగులు**

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 16:**ధనుర్మాసంలో విష్ణు ఆరాధన మోక్షదాయకమని మన పురాణాలు తెలియజేస్తున్నాయి. శ్రీ మహావిష్ణువు ఏకవింశతి అవతారాల్లో ఒకటైన జనులను పాపకర్మాల నుంచి ఉద్ధరించే జనార్ధన స్వామివారిని మార్గశిర, ధనుర్మాసాల్లో దర్శించుకోవడం ద్వారా ధార్మికమైన కోరికలు నెరవేరతాయని, స్వామి వారి కృపాకటాక్షాలు లభిస్తాయని పురాణాలు తెలుపుతున్నాయి. అందుకే భక్తులు అధిక సంఖ్యలో నవ జనార్ధన ఆలయాలను ధనుర్మాసంలో దర్శించుకుంటారు. నారద ప్రతిష్టిత నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయంలో ఈనెల 30వ తేదీన రానున్న వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు తెలిపారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారని, ఆలయ అర్చకులు ఖండవిల్లి ప్రభాకరాచార్యులు ,అంగర రంగాచార్యులు వైకుంఠ ఏకాదశి మహా పర్వదినం రోజు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఉత్తర ద్వారానికి మెరుగులు దిద్దినట్లు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటిన అర్జి బాలకృష్ణకు కమిషనర్ అభినందనలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17:**ఏషియన్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో కాంస్య పతకాన్ని సాధించిన అర్జి బాలకృష్ణకు కమిషనర్ రాహుల్ మీనా అభినందనలు తెలిపారు. రాజమండ్రి రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన అర్జి బాలకృష్ణ మున్సిపాలిటీలో సిల్ట్ పనులు చేసుకుంటూనే, టర్కీలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటాడు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో బాలకృష్ణను కమిషనర్ ఘనంగా సన్మానించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, అర్జి బాలకృష్ణ 74 కేజీల విభాగం స్క్వాడ్ లో బ్రాంజ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రానికి, దేశానికి ఇది గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో బాలకృష్ణ మరిన్ని ప్రపంచ పోటీలలో పాల్గొని విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ వినూత్న, శానిటరి సూపర్ వైజర్ శ్రీనివాస్, శానిటరి ఇన్స్ పెక్టర్ ధనరాజ్ పాల్గొన్నారు.

## విద్యార్థి స్థాయి నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి.

- ఘనంగా 54 వ కార్గిల్ విజయ దివాస్.
- రాష్ట్ర విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**
విద్యార్థి స్థాయి నుంచే విద్యలో నైపుణ్యం తోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెంటపాడు మండలం అలంపురం గ్రామంలోని

టి బి ఆర్ సైనిక్ స్కూల్ లో 54 వ కార్గిల్ విజయ దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రక్షణ కొరకు రాత్రి పగలు అనే తేడా లేకుండా సేవ చేస్తున్న సైనికులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తితో పెంచాలని కోరారు, విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో నైపుణ్యంతో పాటు ఎన్సిసి స్కౌట్ అండ్ గైడ్స్ లాంటి వాటిలో శిక్షణ పొందాలన్నారు సైనికుడు ఏ హోదాలో ఉన్నా ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. భారతదేశం వైపు కన్నెత్తి చూసేందుకు సైతం భయభ్రాంతులకు గురవుతున్న శత్రు దేశాలకు భారతదేశ సైన్యం ఎదురు నిలుస్తుందని దీనికి కారకులైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు తిరుగులేని శక్తిగా నిలిచారని అన్నారు. టి బి ఆర్ వంటి సైనిక్ స్కూల్ ద్వారా భారత సైన్యంలో సేవలు అందించేందుకు ఎన్నికైన విద్యార్థులను ఆయన ప్రశంసించారు. దేశం లోపల ప్రజలు ప్రశాంతంగా ఉండాలంటే దేశం నలువైపులా సైన్యం కాపలా ఉండాలని అన్నారు. అంతటి త్యాగం చేసిన సైన్యంలో చేరి దేశభక్తిని చాటాలని అన్నారు. నియోజకవర్గంలో మిలటరీ మాధవరం గ్రామం నుండి అనేకమంది సైన్యంలో చేరి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం ఎమ్మెల్యేగా తాను గర్వపడుతున్నానని అన్నారు. అత్యున్నత స్థాయి అధికారికి దక్కే గౌరవాన్ని దేశ సైనికునికి ప్రతి పౌరుడు ఇవ్వాలని తెలిపారు. టిబిఆర్ సైనిక్ స్కూల్ చైర్మన్ టి. బోగేశ్వరరావు తమ పాఠశాలలో శిక్షణ పొంది అగ్ని వీర్ లో ఎంపిక అయ్యి సైనికులుగా శిక్షణ పొందడం పద్మావతిఅభినందనీయం అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సైనిక విన్యాసాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం లో స్కూల్ కరస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపాల్ సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు

## వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు ని కలిసిన డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డ్రా. కె ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా డా. కె. ధనుంజయరావు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ కింజరాపు అచ్చెం నాయుడు ని విజయవాడ లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్చం అందచేసి , రాష్ట్ర ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి అప్పగించిన భాద్యతలకు కృతజ్ఞతలు తెలియచేసారు. నూతన సంవత్సరంలో విశ్వవిద్యాలయం సందర్శించాలని శ్రీ అచ్చెం నాయుడు ని ఆహ్వానించారు.
ఈ సందర్భంగా గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు అధ్యరియంలో స్వర్ణాంధ్ర విజన్ - 2047 సాధనే లక్ష్యంగా పనిచేయాలని, ఆదేశించారు .

## ఏసీబీ అధికారులమని బెదిరించి సబ్-రిజిస్ట్రార్ నుంచి రూ.2 లక్షలు కాజేసిన అంతర్రాష్ట్ర సైబర్ ముఠా అరెస్ట్

**భీమవరం, డిసెంబర్ 16 (పెన్ పవర్):**
ఏసీబీ అధికారులమని బెదిరించి మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్ వద్ద నుంచి రూ.2 లక్షలు దోచుకున్న అంతర్రాష్ట్ర సైబర్ ముఠా సభ్యులను పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో నలుగురు నిందితులను విజయవాడలో పట్టుకుని వారి వద్ద నుంచి రూ.85,000 నగదు, 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.
నర్సాపురం డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డీఎస్పీ శ్రీమతి డా. జి. శ్రీవేద గారు కేసు వివరాలను వెల్లడించారు.
కేసు పూర్వాపరాలు
మొగల్తూరు సబ్-రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న శ్రీ సబ్బితి శ్రీనివాస్ గారికి 12-11-2025న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము విజయవాడ ఏసీబీ హెడ్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన బాధితుడు వారు సూచించిన ఫోన్ పే నంబర్లకు విడతలవారీగా రూ.2,00,000 పంపించారు.
తరువాత మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, జతీ.చీశీ.254/2025 ఖ/ం 204, 318(4), 308(2) దీచీూ మరియు ×ు-ాష్ సెక్షన్ 66(%ఇ%) కింద కేసు నమోదు చేశారు.
దర్యాప్తు ఓ అరెస్ట్
జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీమ్ అస్మి, ఐపీఎస్., ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీమతి జి. శ్రీవేద గారి ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బ్యాంక్ లావాదేవీల విశ్లేషణ, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించిన పోలీసులు 16-12-2025 అర్ధరాత్రి 12:30 గంటలకు విజయవాడ రైల్వే స్టేషన్ పార్శిల్ ఆఫీస్ సమీపంలో నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.




అరెస్టయిన నిందితులు
1. నూతేటి జయ కృష్ణ (33) -అనంతపురం జిల్లా
2. వడ్డె రామాంజనేయులు (64) - అనంతపురం జిల్లా
3. వనిత రామాంజనేయులు (37) - చిక్కమగళూరు, కర్ణాటక
4. తరుణ్ పి (20) - చిక్కబళ్లాపూర్, కర్ణాటక

స్వాధీనం చేసుకున్న వస్తువులు
నగదు: రూ.85,000
కీప్యాడ్ ఫోన్లు: 5
స్మార్ట్ ఫోన్లు: 4

నేర విధానం
నిందితులు తమ బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు 'మనీ మ్యూల్ అకౌంట్లు'గా అందించి కమీషన్ తీసుకుంటూ ఈ మోసాలకు సహకరించినట్లు విచారణలో వెల్లడైంది.
అభినందనలు
ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన నర్సాపురం రూరల్ సీఐ శ్రీ జి. దుర్గాప్రసాద్, మొగల్తూరు ఎస్ఐ శ్రీ జి. వాసు, డబ్ల్యుఎస్ఐ వై. నాగలక్ష్మి, సిబ్బంది నాగేంద్రబాబు, పుల్లారావు, సుబ్రహ్మణ్యం, దేవానంద్, శివ దుర్గాప్రసాద్, హెూంగార్డ్స్ శ్రీనివాసు, హేమంత్ కుమార్‌లను జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీ శ్రీ వి. భీమరావు గారు ప్రత్యేకంగా అభినందించారు.

## వైద్యం కోసం వెళుతూ అనంతలోకాలకు




- రోడ్డు ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి.
- వెలిచెరులో విషాదం.

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ ,16**పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్రేయపురం మండల వెలిచేరు గ్రామానికి చెందిన తుర్లపాటి శశి కుమార్ అనారోగ్య రీత్యా విశాఖపట్నం వైద్యం నిమిత్తం కారుపై వస్తుండగా 16 నెంబర్ జాతీయ రహదారి గండేపల్లి గ్రామ శివారు వచ్చేసరికి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తల్లి తుర్లపాటి తులసి(49) అక్కడికక్కడే మృతి చెందగా తొర్లపాటి శశి కుమార్ (27) వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్సై శివ నాగబాబు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
వెలిచేరులో విషాదఛాయలు
కూలి పనికి వెళితే గాని కడుపు నిండని బ్రతుకులు వీరికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.
తల్లి తండ్రి చిన్న కుమారుడు కష్టపడి కూలి పనికి వెళ్లి వెళ్లి పొట్ట నింపుకోవడంతోపాటు శశి కుమార్ వైద్యం నిమిత్తం కష్టపడిన డబ్బులను దాచుకుని వైద్యం చేస్తున్నారు. ఆ నేపథ్యంలోనే వైద్యం చేయించేందుకు విశాఖపట్నం వెళుతుండగా విధి పగ పట్టిందా భగవంతుడు కన్ను ఎర్ర చేశాడా అన్నట్లు రోడ్డు ప్రమాద రూపంలో రోడ్డు ప్రమాద రూపంలో రెండు నిండు ప్రాణాలు తీసుకుపోయిందని గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలవిస్తున్నారు. ఒకే కుటుంబంలో రెండు నిండి ప్రాణాలు బలి కావడం తండ్రీ కొడుకు వీధిని పడ్డం గ్రామస్తులను కలిసి వేస్తోంది. చివరికి ఆదదిక్కు లేని ఇల్లుగా మారిందని వాపోతున్నారు. తల్లి కొడుకుల మృతితో ఆ కుటుంబం రోడ్డుపైనే

## ఆదిత్య విశ్వవిద్యాలయంలో సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టూల్స్‌పై ఎఫ్డిపి ప్రారంభం

ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌కు శ్రీకారం

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 16** :గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో సైబర్ క్రైమ్ దర్యాప్తు రంగంలో అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్డిపి) సోమవారం ప్రారంభమైంది.
"సైబర్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ టూల్స్: ఎ ప్రాక్టికల్ అప్రోచ్ యూజింగ్ ఎన్కేస్ ఫోరెన్సిక్ అండ్ సెల్లెబ్రైట్ " అనే అంశంపై ఈ కార్యక్రమాన్ని పరిశ్రమ నిపుణుల సహకారంతో స్కూల్ ఆఫ్ సైన్సెస్ - ఫోరెన్సిక్ సైన్స్ విభాగం నిర్వహిస్తోంది.
ఈ కార్యక్రమానికి ప్రో-వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్) డాక్టర్ ఎ. రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు స్కూల్ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ డీన్ శ్రీ విలాస్ అనిల్ చవాన్, థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ శ్రీ ప్రబింద్ కుమార్, అదే సంస్థకు చెందిన డిజిటల్ ఫోరెన్సిక్స్ అనలిస్ట్ శ్రీ నవీన్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ పి.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
సభను ఉద్దేశించి డాక్టర్ ఎ. రమేష్ మాట్లాడుతూ, రియల్ టైమ్ కేస్ సాల్వింగ్ సెషన్లు, హ్యాండ్స్-ఆన్ శిక్షణ ద్వారా అధ్యాపకులకు



ఆచరణాత్మక అనుభవం కలుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల దర్యాప్తులో కీలకమైన ఎన్కేస్ ఫోరెన్సిక్, సెల్లెబ్రైట్ వంటి ఆధునిక సాధనాలపై ప్రత్యక్ష అవగాహన ఈ ఎఫ్డిపి ద్వారా లభిస్తుందని చెప్పారు.
ఈ కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పరిశోధనలో అధ్యాపక సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగంలో బోధన, పరిశోధనలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అసోసియేట్ డీన్ విలాస్ అనిల్ చవాన్ తెలిపారు.

## సదరం సర్టిఫికెట్ పొందిన వారికి సహాయ పరికరాలు...

- నాలుగు మండలాల నుండి సమగ్ర శిక్ష క్యాంపుకు హాజరైన వికలాంగులు
- ఐ ఈ కోఆర్డినేటర్ కొమ్మ భాస్కర్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష క్యాంపు

**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 16.**అంగవైకల్య సమస్యను ఎదుర్కొంటున్న విద్యార్థిని, విద్యార్థులు,చిన్నారుల కోసం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాల నందు పాడేరు నుండి ఐ ఈ కోఆర్డినేటర్ కొమ్మ భాస్కరరావు ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష క్యాంపు నిర్వహించారు.భాస్కరరావు మాట్లాడుతూ విలీన మండలాలలో అంగవైకల్యంతో బాధపడుతు, సదరం సర్టిఫికెట్ పొంది ఉన్న వారికి సహాయ పరికరాలు ఇవ్వడం కోసం ఎస్ ఎస్ మెంట్ క్యాంపు నిర్వహించామని తెలిపారు.అన్ని అర్హతలు ఉండి ఎవరికి ఏ సహాయ పరికరం అవసరము వాళ్లను గుర్తించి వారికి సహాయ పరికరాలు ఇస్తామని అన్నారు.ఏఎల్ఐ ఎంసిఓ( ఆర్టిఫిషియల్ లిమ్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సెంట్రల్ గవర్నమెంట్ వారి సహాయంతో వికలాంగులకు సహాయ




పరికరాలను అందించడం జరుగుతుందన్నారు.నాలుగు మండలాల నుండి సమగ్ర శిక్ష క్యాంపుకు 50 మంది వికలాంగులు హాజరయ్యారని తెలిపారు. ఏఎల్ఐఎంసిఓ ప్రొఫెషనల్ ప్రియా,రితిక్ తివారి,ఆర్ శ్యాంసుందర్ బాబు,నాలుగు మండలాల ఐ ఈ రిసోర్స్ టీచర్స్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్,నాలుగు మండలాల ఆయాలు,వికలాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపుకు భారీ స్పందన...



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్16:** మండల కేంద్రమైన అడ్డతీగల లో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో, ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ నేతృత్వంలో జిఎస్ఎల్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. మంగళవారం వారపు సంత కావడంతో అధిక సంఖ్యలో గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామాల వారు ఈ మెడికల్ క్యాంపులో బిపి, షుగర్, కంటి సమస్యలు ఇతర సమస్యలతో బాధపడేవారు డాక్టర్ సలహాతో పరీక్షలు చేయించుకుని, ఉచితంగా పరీక్షలు మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మం టిడిపిమండల అధ్యక్షులు జర్త. వెంకట రమణారెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి జారగడ్డ. మాణిక్యాలరావు, కార్యనిర్వహణ కార్యదర్శి అట్టా. శ్రీను, ఎక్స్ క్లస్టర్ జజ్జువరపు. శ్రీనివాస్ చౌదరి, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మడకం. పైడి దొర గురుకుల పాఠశాల చైర్మన్ బచ్చుల. రాధాకృష్ణమూర్తి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈరోజు. స్వప్న కుమారి, బిజెపి మండల అధ్యక్షులు కురసం. రాజబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని కలిసి వైస్ ఛాన్సలర్ డ్రా. కె. ధనుంజయరావు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 16.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా భాద్యతలు స్వీకరించిన సందర్భంగా డా. కె. ధనుంజయరావు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్చం అందచేసి , రాష్ట్ర ప్రభుత్వం తన పై నమ్మకం ఉంచి అప్పగించిన భాద్యతలకు కృతజ్ఞతలు తెలియచేసారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యాన విశ్వ విద్యాలయం అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుని అభివృద్ధి పదం లో నడవాలి అని కోరారు.

## తాతపూడి వెంకటేశ్వరరావుకు పిహెచ్.డి. అవార్డు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 17**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల పిఆర్ గవర్నమెంట్ కళాశాల నుండి మొట్టమొదటి పిహెచ్.డి. అవార్డును తాతపూడి వెంకటేశ్వరరావు వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ నుంచి అందుకున్నారు. మంగళవారం యూనివర్సిటీలో వీసీ ప్రసన్నశ్రీ తాతపూడి వెంకటేశ్వరరావుకు అవార్డు పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ కాకినాడలోని పిఆర్ గవర్నమెంట్ కాలేజ్ జువాలజీ విభాగం నుండి వెంకటేశ్వరరావు పార్ట్ టైం పిహెచ్.డి. పూర్తి చేశారని చెప్పారు. "ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ బే లోని స్టేబుల్ కార్బన్ (8సి), నైట్రోజన్ ఎన్ ఐ సోటోపిక్ సిగ్నేచర్స్ ఆఫ్ పార్టిక్యులేట్ ఆర్గానిక్ మ్యాటర్, జూప్లాంక్టన్ విశ్లేషణ" అనే అంశంపై పిహెచ్.డి. చేశారని అన్నారు. కాకినాడ బె లోని 11 స్టేషన్స్ లో మూడు సంవత్సరాల పాటు పరిశోధన చేసి డెల్టా ఎన్ బై డెల్టా సి కార్బన్ నైట్రోజన్ ఐసోటోస్ స్టడీస్ ద్వారా ట్రాఫిక్ డైనమిక్స్ ఫుడ్డు ఎనర్జీ లెవెల్స్ ఎలా ట్రాన్స్ఫర్ జరుగుతాయి అనేదానిపై పరిశోధన పూర్తి చేశారని చెప్పారు. జువాలజీ విభాగ అధ్యాపకులు డా. ఎన్ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పిహెచ్.డి. పూర్తి చేశారని తెలిపారు.



రిజిస్ట్రార్ ఆచార్య కె వి స్వామి, ప్రిన్సిపాల్ డా పి విజయనిర్మల వెంకటేశ్వరరావును అభినందించారు.

# దొండపూడిలో జాతీయ రహదారి నిర్మాణానికి మార్గం సుగమం



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 16.**దొండపూడి జాతీయ రహదారి 365 బిబి నిర్మాణానికి మార్గం సుగమం అయ్యిందని మండల సర్వేయర్ తులసి అన్నారు. మండలంలోని దొండపూడి ప్రధాన సెంటర్లో జాతీయ రహదారి 365 (బిబి ) ఇరువైపులా ఆర్ అండ్ బి స్థలంలో ఉన్న రేకు షెడ్లను తొలగించి వారి పేర్లను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేయర్లు ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. అయితే గ్రామస్తుల అభ్యర్థన మేరకు గత కొన్ని రోజులుగా ఈ పనులకు ఆటంకం ఏర్పడిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రహదారికి ఇరువైపులో ఉన్న వారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఊహ దొండపూడి విలేజ్ సర్వేయర్ బి. అరుణ్ కాంత్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి సిబ్బంది పాల్గొన్నారు.

## వాడపల్లిలో వైభవంగా ధనుర్మాస ప్రారంభోత్సవం

భక్తులతో కిటకిటలాడిన వెంకటేశ్వర స్వామి ఆలయం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 16**:కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వేకువజామున ధనుర్మాస ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ధనుర్మాస ఆరంభాన్ని పురస్కరించుకుని గౌతమీ గోదావరి నది జలాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్త విధానంలో విశేష పూజలు, ఆరాధనలు చేపట్టారు.

ఆలయ వసంత మండపంలో అష్టోత్తర నిత్య కల్యాణం పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించగా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజామునుంచే భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నిత్య అన్నదాన పథకానికి పలువురు భక్తులు విరాళాలు సమర్పించి స్వామివారి సేవలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, బాలాజీ నగర్‌కు చెందిన చి. శ్రీనాధు, శ్రీరామ్, కిరణ్ కుటుంబ సభ్యులు నిత్య అన్నదాన పథకానికి రూ.64,000 విరాళంగా అందించారు.విరాళం అందించిన భక్తులను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు

## ఓ ఎన్ జి సి ఉద్యోగులకు సైబర్ నేరాల పై పోలీసులు అవగాహన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 17**

తూర్పుగోదావరి జిల్లా డి. నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం రాజమ హేంద్రవరం ఓ ఎన్ జి సి ఎంప్లాయిస్ కు సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు నిర్వహించారు. ఈ అవగా హన సదస్సు లో సైబర్ ల్యాబ్ పోలీసులు మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల పూర్తిగా అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని, తక్కువ ఇన్వెస్ట్మెంట్ తో ఎక్కువ డబ్బులు వస్తాయని, సులువుగా డబ్బులు సంపాదించాలని అత్యాశకు పోయి, సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బులు పోగొట్టుకుంటురన్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్ లో అపరిచుతులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. అనవసర లింక్‌లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని, వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు

## హెల్పింగ్ హాండ్స్ సేవలు ప్రశంసనీయం సూర్యలక్ష్మి గోపాల్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 16.**మండలంలోని దొండపూడి గ్రామంలో ఉన్న హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సేవలు ప్రశంసనీయమని గోపాల్ మెడికల్ షాప్ యజమాని దాత సూర్యలక్ష్మి గోపాల్ దంపతులు కొనియాడారు. గత హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు చేస్తున్న సేవలను గుర్తించి దాత గోపాల్ మెడికల్ షాప్ యజమాని లక్ష రూపాయలు విలువచేసి ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ యంత్రాన్ని సంస్థ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ దంపతులు మాట్లాడుతూ దొండపూడి పరిసర ప్రాంతాల్లో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చేస్తున్న సేవలకు వెలకట్టలేమన్నారు .ఆ సంస్థలో సభ్యులుగా ఉన్నందుకు తానే ఎంతో గర్వపడుతున్నానన్నాను అన్నారు.సమాజంలో అటు ఆరోగ్యం ఇటు విద్య పరంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని గుర్తించి వారికి అన్ని రకాల సేవలు సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందిస్తున్నారనీ కోవిడ్ 19 సమయంలో ఆక్సిజన్ అందక ఎంతో మంది అల్లాడిపోయారని ప్రాణవాయు అందక ఇబ్బంది పడ్డారన్నారు. అటువంటి వారి కోసం ప్రాణవాయువును అందించే యంత్ర పరికరాన్ని సొంతం సొమ్ములతో కొనుగోలు చేసి ఇవ్వాలనే ఉద్దేశంతోనే కుటుంబ సభ్యుల సహకారంతో ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ యంత్రాన్ని సంస్థకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు

## మండలంలోని తెలుగు తమ్ముళ్ల సంబరాలు..



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 16:** రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రుడా చైర్మన్ గా ఉన్న బొడ్డు వెంకటరమణ చౌదరికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బొడ్డు వెంకటరమణ చౌదరికి తెలుగుదేశం పార్టీతూర్పుగోదావరి జిల్లా ఇన్చార్జ్ నియామకం కావడంపై సీతానగరం మండలంలోని తెలుగు తమ్ముళ్లు అంబరాన్ని అంటేలా ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. వంగలపూడి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తలుచుకుంటూ టిడిపి నాయకులు ఘనంగా కేక్ కటింగ్ చేసి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద టిడిపి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గద్దె నాని, సింగవరం సర్పంచ్ సంగన చిన పోసియ్య, పుక్కల శీను, గద్దేశ్రీనివాస్, చావ కోటేశ్వరరావు, కొరవాటి గోపి, మండ శీను, గుణ్ణం మణికంత, పులప తేజ, తమ్మిశెట్టి ప్రశన్న కూమార్, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## గాడాలలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశం...




**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 16** :కోరుకొండ మండలం గాడాల గ్రామంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు.గాడాల మాజీ ఉపసర్పంచ్ ఆర్యవైశ్య నాయకుడు సుతాపల్లి శ్యామలరావు జనవాణి లో చేసిన విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పై విధంగా ఆదేశించారు. ప్రజా దర్బార్ జనవాణి లో మాజీ ఉప సర్పంచ్ సుతాపల్లి శ్యామల రావు మాట్లాడుతూ ఆరు నెలలుగా తూరలు వేయమని అడిగితే తమ వీధిలో తూరలు తెచ్చి నెల రోజులైందని ఇప్పటివరకు వాటిని వేయలేదని ఇది అధికారుల వైఫలమా? ప్రభుత్వ వైపల్యమా అని ప్రశ్నించారు. అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆయన జన వానిలో పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే బలరామకృష్ణ స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శిని వారం రోజుల్లోగా పని పూర్తి చేయమని ఆదేశించారు .మాజీ ఉపసర్పంచ్ శ్యామలరావు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడిగా బొడ్డు వెంకటరమణ చౌదరి..

కార్యాలయం వద్ద కార్యకర్తలు సంబరాలు..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 16:** తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షునిగా రాజానగర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రుడా చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి నియమించినందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం సాయంత్రం స్థానిక బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటే కేశ్వర రావు,మార్ని రాము, అడపా వీరబాబు, పుప్పాల వెంకటరత్నం, రాజేష్,మాత ప్రభు, తదితరులు ఈ సంబరాలలో పాల్గొన్నారు.

## దోసకాయలపల్లి హై స్కూల్ లో సంసాద్ ఖేల్ మహోత్సవ ఆటల పోటీలు..



ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ,పెన్ పవర్, డిసెంబర్ 16:** కోరుకొండ మండలం దోసకాయలపల్లి మహాత్మా గాంధీ ఉన్నత జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సాంసద్ ఖేల్ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని మానసిక ఒత్తిడిని జయించడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి.

భారతదేశ మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారీ వాజ్ పేయి జన్మదినం పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం దేశమంతటా ఘనంగా నిర్వహించారు.ఈ క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడా కారులను ఎమ్మెల్యే అభినందించి పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల ఎంపీడీఓ, డి ఈ ఓ, తెలుగుదేశం పార్టీ మార్ని రాము, మార్ని బుజ్జి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీను,ముని, జాజుల రాము,మారిశెట్టి త్రిమూర్తులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిళ్లకుర్రు గ్రామపంచాయతీ రోడ్డుపై నిర్లక్ష్యం - వంతెన పరిస్థితి మరింత ఆందోళనకరం



**కొత్తపేట,పెన్ పవర్, డిసెంబర్16:**బిళ్లకుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని కముజువారిపాలెం-నెల్లివారిపేట రోడ్డులో తుప్పలు అధికంగా పెరిగి ప్రయాణం ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై తుప్పలు తొలగించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే మార్గంలో ఉన్న కౌసిక్ మీద వంతెన పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వంతెనకు ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పోల్‌లు విరిగిపోయి, ప్రహరీ గోడలు పెచ్చులు ఊడిపోయి, పలుచోట్ల పగుళ్లు ఏర్పడి అద్వాన్నంగా ఉన్నది.ఇది ఎప్పుడైనా ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వంతెన వద్ద ర్యాంపు పూర్తిగా దెబ్బతిని ఉండటంతో స్కూల్‌కి వెళ్లే చిన్నారులు, ద్విచక్ర వాహనదారులు,స్థానికరైతులు నిత్యం ప్రమాదభయంతో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.ఇంకా మధ్యలో నిలిచిపోయిన వీధిలైట్లు వెలగకపోవడంతో రాత్రివేళల్లో చీకటి అలుముకుని ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. పలుమార్లు పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. తక్షణమే తుప్పలు తొలగించి, వంతెన ర్యాంపు, ఫెన్సింగ్, గోడలను మరమ్మతులు చేసి, వీధిలైట్లను పనిచేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కొవ్వూరుపాడులో చేపల చెరువులకు వేలం

సర్పంచ్ లక్ష్మణ స్వామి




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 16.**

గ్రామాల అభివృద్ధికి స్థానికంగానే ఆదాయ మార్గాలను అన్వేషించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండలంలోని కొవ్వూరుపాడు పంచాయతీ సర్పంచ్ చిలకా లక్ష్మణ స్వామి అన్నారు. కొవ్వూరుపాడు గ్రామపంచాయతీ పరిధిలోని బసవకుంట, అమ్మ చెరువు, కొండాయి చెరువులకు మంగళవారం బహిరంగ వేలాన్ని నిర్వహించారు. బసవకుంట చెరువుకు ప్రభుత్వ ఆదేశానుసారం 5,85,000 నిర్దేశించగా గ్రామానికి చెందిన వేగివాడ దుర్గారావు 6,19000 రూపాయలకు హెచ్చు పాటతో బసవ కుంట చెరువును దక్కించుకున్నారు అన్నారు. అదే విధంగా అమ్మ చెరువుకు 4,8000, వేల రూపాయలకు ప్రభుత్వం ధర నిర్దేశించగా గ్రామానికి చెందిన వేగివాడ నాగేశ్వరరావు 5, 17000 వేల రూపాయల కుఅమ్మ చెరువును దక్కించుకున్నారు. కొండాయి చెరువు 7, 95,000 వేల రూపాయల ప్రభుత్వ దరగా ప్రకటించగా పాత దారులెవరు బహిరంగ వేలంలో పాల్గొనేందుకు ముందుకు రాలేదు దీంతో కొండాయి చెరువుకు వేలం ప్రక్రియ నిలుపుదల చేసినట్లు కార్యదర్శి ఎస్ కే. హమీద్ తెలిపారు. వేలంపాటలో పాల్గొన్న వారితో పదివేల రూపాయలు డిపాజిట్ కట్టించినట్లు తెలిపారు.

## ముల్లూరు గ్రామాన్ని 41 కాంటూరులో కలపాలి...



**కూనవరం,పెన్ పవర్,డిసెంబర్ 16.**పోలవరం ప్రాజెక్టు వలన ముల్లూరు గ్రామం ముంపుకు గురవుతుందని పోలవరం ఇరిగేషన్ అధికారికి ముల్లూరు గ్రామస్తులు తెలిపారు.2009 సంవత్సరంలో ఎకరా భూమికి లక్ష 15 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వడం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు.అప్పటినుండి ఇప్పటి వరకు ముల్లూరు గ్రామానికి ఆర్ అండర్ ఆర్, స్ట్రక్చర్ వెలివేషన్ చేయలేదని అన్నారు.ప్రతి సంవత్సరం వరదల్లో మా గ్రామం,సాగు చేసుకుంటున్నా పొలాలు ముంపుకు గురవుతు నష్టపోతున్నామని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించిన పంట నష్టం,వ్యవసాయ పనిముట్లు,బ్యాంకు లోన్, ఎరువులు,విత్తనాలు ప్రభుత్వం నుండి అందడం లేదని తెలిపారు.వరదల వలన నష్టపోతున్నామని మాకెందుకు నష్టపరిహారం ఇవ్వరని అధికారులను నిలదీయగా మీ వ్యవసాయ భూములకు ప్రభుత్వం నుండి ప్యాకేజీ తీసుకున్నారు కనుక మీకు గవర్నమెంట్ నుండి ఎటువంటి నష్టపరిహారం రాదని అధికారులు అన్నారని అన్నారు.ఈ సంవత్సరం నాలుగైదు సార్లు గోదారి వరదలు రావడం వలన పంట నష్టపోయామని తెలిపారు. అధికారులు స్పందించి మా గ్రామాన్ని 41 కార్టూన్ లో కలిపి,మా గ్రామానికి స్ట్రక్చర్ వాల్యుయేషన్,ఆర్ అండ్ ఆర్, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని గ్రామస్తులు పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారికి మెమొరాండం ఇచ్చారు. అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముల్లూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

